క్లుప్తంగా

కత్తితో వ్యక్తిపై దాడి?

కన్నాయిగూడెం: మండలంలో ఇద్దరి మధ్య జరిగిన గొడవలో ఒకరిపై కత్తితో దాడి చేసిన సంఘటన మండలంలో చోటుచేసుకున్నట్లు సమాచారం. బుధవారం మండలంలోని ఓ గ్రామంలో రాత్రి సమయంలో ఇద్దరు వ్యక్తులు మద్యం తాగడానికి పలువురు బెల్టుషాపులో తాగుతున్న క్రమంలో ఇరువురి మధ్య గొడవకు దారి తీసి ఒకరు అతడి వద్ద ఉన్న కత్తితో దాడి చేసినట్లు మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. దాడికి గురైన వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించినట్లు తెలుస్తుంది. ఈ దాడి పతకం ప్రకారమే జరిగిందా అని పలువురు అనుమానిస్తున్నారు. బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు సమాచారం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

నేడు జేపీఎల్ సీజన్-2 ఫైనల్

ములుగు: జిల్లాకేంద్రంలోని తంగేడు స్టేడియంలో మార్చి 26 నుంచి ప్రారంభమయిన జేపీఎల్ సీజన్-2 ఫైనల్ మ్యాచ్‌ను నేడు(శుక్రవారం) నిర్వహించనున్నట్లు ఆర్గనైజర్లు కిరణ్ ప్రసాద్, సందీప్, ఆనంద్, రంజిత్, అఖిల్, రాంప్రసాద్‌లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బహుమతులు అందించడానికి జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కుంజ సూర్య, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ హాజరుకానున్నట్లు తెలిపారు.

పరిహారం చెల్లించాలి



ములుగు: అకాల వర్షంతో నష్టపోయిన ప్రతీ రైతుకు పరిహారం చెల్లించాలని అంతర్జాతీయ మానవహక్కుల కమీషన్(ఐహెచ్ఆర్సీ) జిల్లా అధ్యక్షుడు బానోత్ వెంకన్న ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన సంఘం సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వేల రూపాయలను పెట్టుబడిగా పెట్టి పంట చేతికి వస్తుందన్న సమయంలో ఒక్క సారిగా కురిసిన అకాల వర్షం భారీ నష్టాన్ని మిగిల్చిందని అన్నారు. సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సునీల్‌వీరేంద్ర, ఉపాధ్యక్షుడు కంచర్ల రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కనకం సంజీవ, సహాయ కార్యదర్శి కెత్తె ఆనంద్, కో కన్వీనర్ రుద్రబోయిన మల్లేష్‌గౌడ్, గోల్కొండ రాజు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ



గోవిందరావుపేట: ఇల్లందులో ఈ నెల 17న నిర్వహించే తుడుం దెబ్బ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీస్ జాతీయ నాయకుడు నెమలి నర్సయ్య పిలుపునిచ్చారు. మండలంలోని పస్రా గ్రామంలోని కొమురం భీం విగ్రహం వద్ద తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు గొంది కిరణ్ ఆధ్వర్యంలో చలో ఇల్లందు ఆదివాసీ బహిరంగ సభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెమలి నర్సయ్య హాజరై మాట్లాడుతూ.. ఇల్లందులో జరిగే బహిరంగ సభకు ఎమ్మార్పీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లెం సారయ్య, వట్టం జనార్దన్, ఈక జగ్గారావు, అన్నెబోయిన కేశవరావు, యనగందుల మొగిళి, ముద్దబోయిన రాము, చింత విజయ్, వెంకట్ ప్రసాద్, నక్క బుచ్చన్న, సువర్ణపాక లక్ష్మీ, చింత మేనకబేడి తదితరులు పాల్గొన్నారు.

శివాలయానికి రూ.2.16లక్షల విరాళం



చిట్యాల: మండలంలోని నవాబుపేట గ్రామంలో శివాలయ పునర్నిర్మాణానికి దాతలు ముందుకు వస్తున్నారు. మండలంలోని ఏలేటిరామయ్యపల్లి గ్రామానికి చెందిన ఏలేటి నర్సయ్య, లింగమ్మ, ముత్తమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు కొత్తూరు వెంకటమ్మ-స్వామిరెడ్డి, కొత్తూరు హేమ-మల్లారెడ్డి, కొత్తూరు శిరీష-నర్సింహారెడ్డి(డాక్టర్), కొత్తూరు సుష్మ-విజేందర్‌రెడ్డి దంపతులు శివాలయ నిర్మాణానికి రూ.2లక్షల 16వేలు ఆలయ కమిటీ చైర్మన్ కసిరెడ్డి రత్నాకర్‌రెడ్డికి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా రత్నాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. శివాలయ గుడి నిర్మాణానికి ఉమ్మడి జిల్లాలోని ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చెక్క నర్సయ్య, నరేష్, సత్యనారాయణరెడ్డి, సమ్మిరెడ్డి, శంకర్, సారంగం, శరత్, రాజయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణాల్లో నాణ్యతా లోపం

- సైడ్ కాల్వల నిర్మాణంలో నిబంధనలు పాటించని కాంట్రాక్టర్
- పగుళ్లు తెలుతున్న స్లాబ్‌లు
- వాటర్ క్యూరింగ్ చేయాని వైనం
- పట్టించుకోని ఎన్‌హెచ్ అధికారులు

ఎస్ఎస్‌తాడ్వాయి: మండల కేంద్రంలోని రోడ్డుకు ఇరువైపులా నిర్మిస్తున్న సైడ్ కాల్వల నిర్మాణంలో నాణ్యత లోపిస్తుందనే ఆరోపణలు వస్తున్నాయి. రోడ్డు విస్తీర్ణం అనంతరం రోడ్డుకు ఇరువైపులా సైడ్ కాల్వలు నిర్మించి వాటిపై స్లాబ్ వేస్తున్నారు. నిర్మాణంలో నాణ్యత ప్రామాణాలను సంబంధిత కాంట్రాక్టర్ పాటించకుండా ఇష్టారీతిన పనులు చేస్తున్నారనే ప్రజలు ఆరోపిస్తున్నారు. సీసీ పనుల్లో నిబంధనల మేరకు కంకర, సిమెంట్, ఇసుక వినియోగించాల్సి ఉండగా నిబంధలను పాటించకుండా కాల్వల నిర్మాణం పనులు చేయడంతో పనుల్లో నాణ్యత లోపాలు కొట్టచ్చినట్లు కనిపిస్తున్నాయి.

పగుళ్లు తెలుతున్న స్లాబ్‌లు



పగుళ్లు తెలిన కాల్వల స్లాబ్

కాల్వలు నిర్మించిన తర్వాత పైన స్లాబ్ వేస్తున్నారు. ఇసుక, కంకర, సిమెంట్ సమపాలన లేకపోవడంతో స్లాబ్ వేసిన రెండు రోజులకే పగుళ్లు తెలుతున్నాయి. సీసీ పనుల చేస్తున్న సమయంలో నాణ్యత ప్రమాణాలను ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించడం లేదని స్థానికులు వాపోతున్నారు. దీంతో కాంట్రాక్టర్ గుమాస్తాలే దగ్గరుండి ఇష్టానుసారంగా పనులు చేయిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. స్లాబ్ సీసీ పోసిన తర్వాత వైబ్రేషన్ మిషన్‌తో కుదించాల్సి ఉండగా పారలతో చదును చేస్తున్నారు. అంతేకాకుండా కాల్వలు నిర్మించిగానీ దానిపై స్లాబ్ వేసిన తర్వాత కనీసం రోజుకు రెండు సార్లు అయిన వాటర్ క్యూరింగ్ చేయాల్సి ఉంది. సీసీ వేయడమే తప్ప తిరిగి క్యూరింగ్ చేసిన దఖాలాలు కనిపించ డం లేదు. ఎండలకు క్యూరింగ్ చేయకపోవడంతో సీసీ పోడిగా మారి పగుళ్లు తెలుతున్నాయనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



మిషన్‌తో కాకుండా స్లాబ్‌ను పారతో చదును చేస్తున్న కూలీ

ప్రాథమిక హక్కులను పరిరక్షించుకుందాం..

వాజేడు: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు కల్పించిన ప్రాథమిక హక్కులను పరిరక్షించుకుందామని జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ మండల ఇన్‌చార్జ్ కాకర్లపూడి విక్రాంత్ అన్నారు. మండల పరిధిలోని కొంగాలలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. ప్రభుత్వాలు కల్పించిన చట్టాలు, ప్రాథమిక హక్కులపై బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజలంతా సంఘటితమై పోరాటం చేయాలన్నారు. మన హక్కులను మనమే కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దంతులూరి విశ్వనాథ ప్రసాదరాజు, దట్ల వాసు, జగన్నాథరాజు, ఖాజావలి, కాలీ కృష్ణ, చింత కార్తీక్, ముప్పిరి సతీష్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న విక్రాంత్

రాజ్యాంగంపై అవగాహన పెంచడమే లక్ష్యం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్: రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా, జై భీం, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 18, 19, 30 వార్డుల్లో (గాంధీనగర్, ఎల్బీ నగర్, రెడ్డికాలనీ) కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దేవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన యాత్రలో పాల్గొని మాట్లాడారు. దేశంలో పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, టీపీసీసీ సభ్యుడు మధు పాల్గొన్నారు.

గురుకులాల్లో నాణ్యమైన భోజనం

- గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ బానోత్ రవిచందర్

ములుగు: గురుకులాల్లో డైట్ చార్జీలు పెరిగిన తరువాత విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందుతుందని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ బానోత్ రవిచందర్ సూచించారు. ఈ మేరకు గురువారం ఆయన జిల్లా కేంద్రంలోని బాలికల ఆశ్రమ గురుకుల పాఠశాలను మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. మెను చార్ట్ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. స్వయంగా కిచెన్‌కు వెళ్లి సిద్ధం చేసిన రోజువారి భోజనాన్ని చూశారు. ప్రతీ రోజూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచారని అన్నారు. భోజనం విషయంలో ఏ విద్యార్థి ఇబ్బంది పడకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్‌పాషా, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుక్కల నాగరాజు, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అభినయ్‌చారి, జిల్లా నాయకుడు లక్కీ తదితరులు పాల్గొన్నారు.



భోజనాన్ని పరిశీలిస్తున్న రవిచందర్

విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయాలి

- ఎస్సై జక్కుల సతీశ్

వెంకటాపురం(ఎం): విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను ఉపాధ్యాయులు వెలికితీయాలని ఎస్సై జక్కుల సతీశ్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని వేదవ్యాస ఉన్నత పాఠశాలలో ఓపెన్ హౌజ్, గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి హెచ్ఎం పోశాల వీరమల్లు అధ్యక్షత వహించగా ఎస్సై ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యారంగంలో జరుగుతున్న మార్పులు, నూతన విద్యావిధానం, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధిపై ఎస్సై వివరించారు. విద్యార్థులు ప్రాజెక్టుల ద్వారా తమ సృజనాత్మకతను వ్యక్త పరచగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత డాక్టర్ కందాల రామయ్యతో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జగదీశ్వర్, డైరెక్టర్లు చింతిరెడ్డి సూర్యప్రకాశ్‌రెడ్డి, పసునూటి రాజయ్య పాల్గొన్నారు.



విద్యార్థికి గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్ అందిస్తున్న ఎస్సై

పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి



ములుగు రూరల్: నిరసన తెలుపుతున్న నాయకులు



ములుగు: మాట్లాడుతున్న గుంటోజు పావని

ములుగు రూరల్: కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని సీపీఎం మండల కార్యదర్శి గఫూర్‌పాషా డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో గ్యాస్ బండ నెత్తిన పెట్టుకొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధర రూ.50 పెంచడంతో పేద, మధ్యతరగతి ప్రజలపై భారం పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొర్ర రాజు, ప్రవీణ్, సద్దాహుస్సేన్, పాణి, రాజక్క, ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ములుగు: గ్యాస్ సిలిండర్‌పై రూ. 50 పెంచి కేంద్ర ప్రభుత్వం సామాన్యులపై భారం మోపిందని కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు గుంటోజు పావని ఆరోపించారు. జిల్లాకేంద్రంలో గురువారం నిర్వహించిన మహిళా కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళల అభ్యున్నతికి సీఎం రేవంత్‌రెడ్డి హయాంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలను అమల్లోకి తీసుకవస్తున్న తరుణంలో కేంద్రం అందుకు వ్యతిరేకంగా వ్యవహరించడం సరికాదని అన్నారు. వెంటనే పెంచిన ధరను తగ్గించాలని కోరారు.

రజతోత్సవాన్ని విజయవంతం చేయాలి

కన్నాయిగూడెం: వరంగల్‌లో ఈనెల 27న నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ పిలుపునిచ్చారు. మండలంలోని పార్టీ కార్యాలయంలో గురువారం కార్యకర్తతో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. అలాగే ముప్పనపల్లిలోని సాయిని సూరయ్య మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో వైద్యం పొంది ఇంటికి వచ్చిన మండల బీఆర్ఎస్ ఎస్సీసెల్ అధ్యక్షుడు మావురిగారి వెంకటయ్య భార్య లక్ష్మిని పరామర్శించారు. మండల అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య, ప్రతీప్‌రావు, కావిరి చిన్నకృష్ణ, గోవిందనాయక్, తాటి కృష్ణ, పూజారి శ్రీనువాస్, పూజారి కిషోర్, మట్టం వెంకటేశ్వర్లు, రాంబాబు, వెంకటయ్య, రాజుకుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాకులమర్రి లక్ష్మణ్

మహాసభలను జయప్రదం చేయండి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జాగటి రవితేజ

ఏటూరునాగారం: ఖమ్మంలో ఈనెల 25, 26, 27న జరిగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జాగటి రవితేజ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుంచి ఇప్పటివరకు విద్యార్థులకు విద్యాశాఖ మంత్రి లేనట్టేనన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల కాక పేద మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు అనేక అవస్థలుపడుతున్నరన్నారు. దానితో పాటు ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. అద్దె భవనాలతో ఉన్నటువంటి ప్రదేశాల్లో ప్రభుత్వ భవనాలు నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బట్టి స్వామి, మండల అధ్యక్షుడు ముక్కెర ధనుష్, మండల నాయకులు సాయి మిథున్, రక్షయ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌బాబు

మంగపేట: మండలంలో ఇటీవల కురిసిన వడగళ్ల వర్షంతో పంట నష్టపోయిన బాధిత రైతులకు ప్రభుత్వం వెంటనే ఎకరాకు రూ.25,000 పంట నష్ట పరిహారాన్ని చెల్లించి ఆదుకోవాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు అన్నారు. మండలంలోని మల్లూరు, మొట్లగూడెం, నర్సింహాసాగర్, శనిగకుంట, బాలన్నగూడెం, తిమ్మంపేట గ్రామాల్లో ధాన్యం రాలిపోయిన వరి పంట పొలాలను ఆయన గురువారం పరిశీలించారు. ఆయా గ్రామాల్లోని బాధిత రైతులతో ఆయన మాట్లాడి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ గోవింద్‌నాయక్, జిల్లా సీనియర్ నాయకులు తాటి కృష్ణ, ప్రదీప్‌రావు, ఎడ్లపల్లి నర్సింహారావు, రాజు యాదవ్, శంకర్, సుకుమార్, చిట్టిమళ్ళ సమ్మయ్య, దంతెనపెల్లి నరెందర్, మంగపేట ఎప్ఎస్‌సిఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరెందర్, తదితర నాయకులు ఉన్నారు.

వెంకటాపురం(ఎం): ఈదురుగాలులతో మూడు ఎకరాల అరటితోటను కోల్పోయిన రైతు పిట్టల సురేష్‌ను ప్రభుత్వం ఆదుకోవాలని ఎంఎస్‌పీ జిల్లా కార్యదర్శి కాడపాక శ్యాం కోరారు. గురువారం నేల కొరిగిన అరటితోటను సందర్శించి రైతును పరామర్శించారు. పంట చేతికందే సమయంలో ఈదురు గాలుల బీభత్సానికి అరటిచెట్లు విరిగిపోయి పంట కుప్పకూలిపోయిందన్నారు. ప్రభుత్వం రూ.ఆరు లక్షల పరిహారాన్ని రైతుకు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంఎస్‌పీ నాయకులు రమేష్, భాస్కర్ పాల్గొన్నారు.

గోవిందరావుపేట: ఇటీవల కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన వారందరికి రాష్ట్ర ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యలయం ఎదుట సీపీఎం మండల కార్యదర్శి సోమా మల్లారెడ్డి అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీరెడ్డి సాంబశివ హాజరై మాట్లాడుతూ.. గాలి వానతో నష్టపోయిన వారందరికి నష్ట పరిహారం ఇవ్వాలని అన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిట్టిబాబు, గొంది రాజేష్, అంబాల మురళి, గుండు రామస్వామి, పల్లపు రాజు, కొమ్ము రాజు, మంచాల కవిత, శ్రీరామోజు సువర్ణ, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.



మంగపేట: దెబ్బతిన్న వరి పంటను పరిశీలిస్తున్న లక్ష్మణ్‌బాబు



వెంకటాపురం(ఎం): దెబ్బతిన్న అరటితోటను పరిశీలిస్తున్న నాయకులు

పౌష్టికాహారంతో ఆరోగ్యం



అవగాహన కల్పిస్తున్న సరిత

ఎస్ఎస్‌తాడ్వాయి: గర్భిణులు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని అంగన్‌వాడీ టీచర్ సరిత తెలిపారు. పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా మండలంలోని కాటాపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ సరిత జాగ్రతలు, ఆహార అలవాట్ల గురించి వివరించారు. తల్లులకు రక్తహీనతపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రంలోని పౌష్టికాహార పదార్థాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎం నావలోక, ఆశలు కవిత, అనిత పాల్గొన్నారు.,

నార్లాపూర్‌లో తాగునీటి కొరత



నీటి కోసం పడిగాపులు కాస్తున్న ప్రజలు

ఎస్ఎస్‌తాడ్వాయి: మండలంలోని నార్లాపూర్‌లోని ఎస్టీ కాలనీలో తాగునీటి కొరతతో కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఎస్టీ కాలనీలోని ప్రజలకు మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో తాగునీటి కోసం నిరీక్షిస్తున్నారు. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి నల్లాలకు నీటి సరఫరా చేసి నీటి కొరత లేకుండా చేయాలని కోరుతున్నారు.

బాధితులకు సాయం అందించాలి

ఎస్ఎస్‌తాడ్వాయి: అకాల వర్షాలకు నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం నుంచి తక్షణ సాయం అందించేందుకు కృషి చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మణ్ తహసీల్దార్‌ను కోరారు. గురువారం ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలను స్వీకరించిన సురేష్‌బాబును మండల బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఇళ్లు దెబ్బతిన్న బాధితులకు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భర్తపురం నరేష్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు డ్యాగాల సలేందర్ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జంగా హన్మాంతరెడ్డి, నాయకులు చెంగల సుభాష్, అలకుంట చిన్న, ఆళ్ల నవీన్, రఘు, మెడిశెట్టి పురుషోత్తం జీడీ ప్రశాంత్, వెంకన్న, దిలీప్ సేనాపతి పాల్గొన్నారు.



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న నాయకులు

మావోయిస్టులకు వ్యతిరేకంగా కరపత్రాలు

గోవిందరావుపేట/ ఎస్ఎస్‌తాడ్వాయి/ మంగపేట: పలు మండలాల్లో పలుచోట్ల మావోయిస్టులకు వ్యతిరేకంగా ఆదివాసీ యువజన సంఘం పేరుతో కరపత్రాలు వెలిశాయి. గోవిందరావుపేట మండల కేంద్రంతో పాటు మొద్దులగూడెం, ప్రాజెక్ట్ నగర్, పస్రా, చల్వాయి, దుంపెల్లిగూడెం, లక్ష్మీపురం, కర్లపల్లి, బుస్సాపూర్, మచ్చాపూర్, గొత్తికోయ గూడేల్లో, ఎస్ఎస్‌తాడ్వాయిలోని ఊరట్టం, తాడ్వాయి, మేడారంలో, మంగపేటలోని మంగపేట, కమలాపురం గ్రామాల్లోని వివిధ ప్రాంతాల్లో బుధవారం అర్ధరాత్రి ఆదివాసీ యువజన సంఘం పేరిట మావోయిస్టులకు వ్యతిరేకంగా కరపత్రాలు వెలిశాయి. ఈ కరపత్రాల్లో 'మమ్మల్ని బతకనివ్వండి.. నిత్యం ఆదివాసీ ప్రజలపై ఆధారపడి బతికే మీరు అడవుల్లో విచ్చల విడిగా మందుపాతరలు పెట్టడం సరికాదు.. ఇదేనా మీ సిద్ధాంతం అంటూ' ఆదివాసీ సంఘాల పేరుతో ప్రశ్నలు కనిపించాయి. ఆదివాసీలు అడవులపై అధారపడి జీవిస్తున్నారని అడవుల్లో మవోయిస్టులు మందుపాతరలు పెట్టి ఆదివాసీల ప్రాణాలను బలితీయొద్దంటూ రాశారు. మవోయిస్టులు అమర్చిన మందు పాతరల వలన చాలా మంది అమాయక ఆదివాసీలు మృతి చెందారని, కొంత మంది ఆదివాసీలు శశ్వాత అంగవైకల్యానికి గురయ్యారని వాల్ పోస్టర్లలో పేర్కొన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను నియంత్రించే అధికారం మీకెక్కడిదని, అడవుల్లో విచ్చల విడిగా మందుపాతరలు పెడితే ఆదివాసీలు బతికేదెలా అంటు మమ్మల్ని బతకనివ్వరా, మా ప్రాంతాలపై మీపెత్తనం ఎంటని రాసి ఉంది. కాగా, ఈ పోస్టర్లు ఎవరు వేశారనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నట్లు సమాచారం.



మేడారంలో అటించిన పోస్టర్

సీసీ రోడ్ల పనులు ప్రారంభం

గోవిందరావుపేట: మండలంలోఏని చల్వాయిలో నూతన సీసీ రోడ్ల నిర్మాణాలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పైడాకుల కృష్ణమూర్తి గురువారం ప్రారంభించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు వేల్పుగొండ ప్రకాశ్, గనపాక సుదాకర్, మాజీ ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మీ అనిల్ యాదవ్, ఉమాదేవి, హరిప్రసాద్, సారయ్య, సాయి, నర్సయ్య, వెంకటేష్, కొమురయ్య పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రేగొండ: మండలంలోని రేపాక గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-06 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో ఈ రోజు వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు. పాఠాలు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు.